12)సామంతం / బహుదారి

ప॥ ఏమి సేయుదు నింక నిందిరాధీశ్వరుడా । నీమఱగు చొచ్చితిని నెరవేర్తుగాక ॥

చ॥ కడి వోనిజవ్వనము కలిమిలేమెఱుగునా । బడినుండి మిగుల బుణపరచుగాక ।
అడియాసలెల్లా బుణ్యముబాప మెఱుగునా । వెడగుదనలో దయ విడిపించుగాక ॥

చ॥ వలపువెఱ పెఱుగునా వాడిమొనలకు నైన । బలిమి దూరించ జలపట్టుగాక ।
చలనమందినమనసు జాతి నీ తెఱుగునా । కలిసి హేయమున కొడిగట్టించుగాక ॥

చ॥ యెలమి రతివశము యెగ్గుసిగ్గెఱుగునా । బలిమి దిట్లకు నొడబఱచుగాక ।
యిలలోన శ్రీవేంకటేశ నీమాయ లివి । తలగించి యేలితివి దయసేతుగాక ॥